**విలేకరులు కావలెను**

తెలంగాణ వాణి

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక








సంపుటి: 16 | సంచిక : 84 | ఆదివారం 19. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00




# ఆహార, ఔషధ కల్తీల నిరోధానికి కఠిన చట్టం తీసుకురావాలి

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- టీజీఎఫ్ఏడీసీఏ రూపకల్పనపై పెవిలియన్‌లో సమావేశం
- పండ్లపై విచ్చలవిడిగా రసాయనాలు వినియోగించ కూడా చర్యలు తీసుకోవాలి
- రసాయన అవశేషాలు వలన దేశాలు దిగుమతులను నిరాకరిస్తున్నాయి
- కల్తీలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలి
- ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేచాలి
- పాల్గొన్న డీజీపీ ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,

హైదరాబాద్ తెలంగాణ వాణి)
రాష్ట్రంలో ఆహార, ఔషధాల్లో కల్తీని పూర్తిగా అరిక ట్టేందుకు కఠిన చట్టాన్ని రూపొందించాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశిం చారు. తెలంగాణ ఆహార కల్తీ, ఔషధ నియంత్రణ చట్టం (టీజీఎఫ్ఏడీసీఏ) రూపకల్పనపై ఎంసీహెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, పాలు వంటి ఆహార పదార్థాల్లో కల్తీ పెరగడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు, పండ్లు త్వరగా మగ్గేం దుకు విచ్చలవిడిగా రసాయనాలు వినియో గించడం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిం దన్నారు. ఎరువులు, పురుగుమందుల అధిక విని యోగంతో పంట ఉత్పత్తుల్లో రసాయన అవశేషాలు బయటపడుతున్నాయని, దీంతో కొన్ని దేశాలు దిగుమతులను నిరాకరిస్తున్నాయని పేర్కొన్నారు. మార్కెట్లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విక్రయిస్తున్న వస్తువులు నిజంగా సేంద్రియమై నవేనా అనే విషయాన్ని నిర్ధారించే వ్యవస్థ అవసరమన్నారు.కల్తీ నిరోధానికి సమగ్ర చట్టాలు అమలులో ఉన్న దేశాలను సందర్శించి అక్కడి విధా నాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

## అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 70వేల ఉద్యోగాలిచ్చాం: సీఎం రేవంత్ రెడ్డి



అందెశ్రీ గానాలు తనలో స్ఫూర్తిని నింపాయని అన్నారు. అందె శ్రీ తన పెద్దన్న అని ఆయనే తనకు స్ఫూర్తి అని చెప్పారు. అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ రాష్ట్రగీతంగా మారి బడుల్లో, గుడుల్లో మోగుతుందని అంతా భావించారని కానీ దొర అహంకారంతో అందెశ్రీ పాటను, మాటను నిర్భందించారని ఆరోపించారు. అందెశ్రీ స్మృతివనం భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లా డుతూ.. పెన్నుల మీద మన్ను కప్పితే అవి గున్నులై మొలకెత్తినట్టు ఆ నిర్భందం నుండి తెంచుకుని ప్రతిగుడిలో, బడిలో అందెశ్రీ పాట వినిపిస్తుందని అన్నారు. అందెశ్రీ, గద్దర్ లాంటి యుద్ధనౌకలతో పెట్టుకున్నోడు కాలగర్భంలో కలిసిపోతాడని ఆ రోజే చెప్పామన్నారు. అందెశ్రీ కుటుంబాన్ని నడిపేందుకు కష్టపడినా దొరల మోకాళ్ల వద్ద మోకరిల్లను అని అన్నాడని చెప్పారు. ప్రజలపై ఆధిపత్యం చెలాయించాలని కొందరు చూశారని, తెలంగాణను తమ కుటుంబమే తరత రాలు పాలించాలని భావించారన్నారు. అలాంటి సమయంలోనే అందెశ్రీ లాంటివాళ్లు వచ్చార న్నారు. ఈరోజు మేకతోలు కప్పుకున్న తోడేళ్ల లాంటి వాళ్లు బయటకు వచ్చారని వ్యాఖ్యానిం చారు.




## 'విక్రమ్-1' విజయంపై ప్రధాని మోడీ హర్షం

- ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా అభినందనలు
- "నేను స్కైరూట్ ఏరోస్పేస్ బృందంతో మాట్లాడాను.
- భారత అంతరిక్ష ప్రస్థానంలో ఇదొక అత్యంత కీలకమైన మైలురాయి.



## చత్తీస్‌గఢ్ అడవుల్లో మావోయిస్టుల భారీ డంప్

హైదరాబాద్ తెలంగాణ వాణి)
చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా ఖాదర్ గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాచిన భారీ డంప్‌ను భద్రతా బలగాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నాయి. పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, డంప్‌లో భారీ మొత్తంలో పేలుడు పదార్థాలతో పాటు కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, మెడికల్ కిట్, మావోయిస్టు సాహిత్యం, ఆయుధాలు లభ్యమయ్యాయి. స్వాధీనం చేసుకున్న సామగ్రిలో ఒక 303 రైఫిల్, ఆరు 315 రైఫిళ్లు, ఒక 12 బోర్ తుపాకీ, బీజీఎల్ (బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్), ఆర్ఎఫ్ డిటెక్టర్, జీపీఎస్ పరికరం, యాంటెన్నా, పెన్ డ్రైవ్‌లు, మెమరీ కార్డులు, మావోయిస్టు సాహిత్యంతో పాటు 44 బీజీఎల్ షెల్స్‌లిలి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.



## మహిళా కూలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి

- కష్టసుఖాలు, కుటుంబ పరిస్థితులు,
- అవసరాలను అడిగి తెలుసుకున్న మంత్రి
- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు



ఫలించిన పాటిల్ చర్చలు..

## ఒక్కటైన బండి సంజయ్, ఈటల రాజేందర్

- బీజేపీలో ఇద్దరు కీలక నేతల మధ్య తలెత్తిన విభేదాలు..
- రాజ్యసభ ఎంపీ కె.లక్ష్మణ్ ఇల్లు వేదికైంది.
- భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీని మరింత అధికార దిశగా పని చేయాలి



## 18 రోజుల పసికందును నేలకేసి కొట్టి చంపిన తండ్రి

సంగారెడ్డి జిల్లా జోగిపేటలో ఘటన
తల్లిదండ్రుల ప్రేమ వివాహం
కొన్ని రోజులుగా వీరి మధ్య తరచూ గొడవలు




## విద్యుత్ రంగాన్ని ఆధునికీకరించి నిరంతర సరఫరా అందించాలి

- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సమీక్ష
- ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం
- తాగునీటి సరఫరా, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం
- డిస్కంల ఆర్థిక క్రమశిక్షణను బలోపేతం చేయాలి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాల యంలో విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ, ఆర్థిక నిర్వహణ, భవిష్యత్ అవసరాలకు సంబంధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశాలను ముందుగానే అంచనా వేసి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా, వ్యవసాయానికి అవస రమైన విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖల విద్యుత్ బకాయిల వసూళ్లను వేగవంతం చేసి డిస్కంల ఆర్థిక క్రమశిక్షణను బలోపేతం చేయాలని సూచించారు.
ప్రతి వినియోగదారుడికి నాణ్యమైన విద్యుత్ అందిం చేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించాలని, రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించాలని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మోడల్ సబ్‌స్టేషన్ తరహాలో రాష్ట్రంలోని అన్ని సబ్‌స్టేషన్లను ఆధునికీకరిం చాలని, భూమి కొరత ఉన్న ప్రాంతాల్లో ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

## రోడ్ల సౌకర్యంతోనే పరిశ్రమలు, వ్యాపారాల అభివృద్ధి

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- వికారాబాద్ జిల్లా తాండూరులో 8 హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం
- ప్రజా పాలనలో భాగంగా 30 మాసాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు
- కాంగ్రెస్ పాలనలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు.
- ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తూనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ప్రత్యేక నిధులతో రోడ్లు, అభివృద్ధి పనులకు శ్రీకారం






### బహదూర్‌గూడలో ఉద్రిక్తత

## హైడ్రా, రెవెన్యూ అధికారులను అడ్డుకున్న రైతులు..

- బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం సేకరించిన స్థలంలో కంచె వేసేందుకు వెళ్లిన అధికారులు
- 650 ఎకరాల భూమికి హైడ్రా సాయంతో కంచె
- నిరసిస్తూ ఆర్డీవో శ్రీధర్‌తో స్థానికులు వాగ్వాదం
- అధికారుల తీరును నిరసిస్తూ రైతులు నినాదాలు
- రైతులు, పోలీసులకు మధ్య జరిగిన తోపులాట
- తమకు న్యాయం చేశాకే కంచె వేయాలని డిమాండ్

## రేవంత్ గుర్తు పెట్టుకో.. హిట్లర్ కంటే దారుణంగా నీకైమాక్స్

- 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా
- భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సు
- "తెలంగాణ ఉద్యమంలో వేల మంది విద్యార్థులను చంపిన పార్టీ కాంగ్రెస్.
- జిత్తులమారి నక్కలాంటి కాంగ్రెస్ పార్టీ యువతను మోసం చేసింది.
- యువతరంతో పెట్టుకుంటే తరాలపాటు పుట్టగతులు లేకుండా పోతారు.
- యూత్ డిక్లరేషన్‌లో రాహుల్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి.
- తెలంగాణలో నోటిఫికేషన్లు లేవు.. లూటిఫికేషన్లే. యువతకు జాబులు లేవు..
- రాహుల్‌గాంధీ జేబులే నిండుతున్నాయి
- రేవంత్‌కు పదవి ఇచ్చింది యువతకు జాబులు ఇచ్చేందుకా..
- ఇంగ్లీష్ క్యాలెండర్లు మారాయి కానీ, జాబ్ క్యాలెండర్ మాత్రం మారట్లేదు.



## మత్స్యకారుల మృతిపై సీఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి



పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో ముగ్గురు గిరిజన మహిళలు సహా ఐదుగురు గల్లంతై, మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గోదావరి నదిలో చేపలవేటకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారన్న విషయంపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొమ్ము కొత్తగూడెంనకు చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేష్ అనే ఐదుగురు నదిలో వేటకు వెళ్లి మరణించినట్లుగా తెలిపారు. ఈ సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం.. వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హోంమంత్రి అని ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ట్రైనీ డి.ఎస్.పి లకు కరీంనగర్ సి.పి గౌష్ ఆలం 'పాఠాలు'

- కేస్ స్టడీగా సంచలన 'పి.ఎమ్.జె జ్యువెలరీ' దోపిడీ కేసు ఛేదనం!
- డిజిపి సివి. ఆనంద్ ఆదేశాలు
- ట్రైనీ అధికారు లకు ప్రాక్టికల్ గైడ్‌గా మారిన కరీంనగర్ పోలీస్ సంచలన ఆపరేషన్





**హైదరాబాద్:జూలై 18 (తెలంగాణ వాణి)**

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో శిక్షణలో ఉన్న 112 మంది గ్రూప్-1 సాధించి డి.ఎస్.పి లైన అధికారులకు ప్రతిష్టాత్మక మైన 'పి.ఎమ్.జె జ్యువెలరీ' డెకాయిటి (దోపిడీ) కేసును ఒక కేస్ స్టడీగా వివరించడం జరిగింది.రాష్ట్ర డి.జి.పి సి.వి.ఆనంద్ ఆదేశాల మేరకు సుమారు మూడు న్నర గంటల పాటు నిర్వ హించిన ఈ ప్రత్యేక శిక్షణ సదస్సులో కరీంనగర్ సి.పి గౌష్ ఆలం ట్రైనీ అధికా రులకు క్షేత్రస్థాయి అనుభ ??వాలను,కేసు వివరాలను వివరిస్తూ అవగాహన కల్పించారు.

**అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ - సాంకేతిక పరిజ్ఞానంతో కేసు ఛేదనం**

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచ లనం సృష్టించిన ఈ కేసు దర్యాప్తులో నిందితులు అత్యంత సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించి నేరా నికి పాల్పడినప్పటికీ, తెలంగాణ పోలీస్ శాఖ తమకున్న అత్యాధునిక సాంకేతిక పరికరాల (టూల్స్) ద్వారా డాటాను సేకరించి కేసును విజయ వంతంగా ఛేదించిన తీరును ఈ సదస్సులో వివరించా రు.ఈ కేసులో కరీంనగర్ కమిషనరేట్ సాధించిన విజయానికి పై అధికారుల సహకారం,సహోద్యోగుల సమష్టి కృషి (టీమ్ వర్క్) ప్రధాన కారణమని పేర్కొ న్నారు.

**ఆరు రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాల గాలింపు..... 08 మంది నిందితుల అరెస్ట్**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రా ల్లో ఉన్న వివిధ జిల్లాల ఎస్.పి.లు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం సహోద్యుగులు ఈ కేసు దర్యాప్తులో ఎంత గానో సహకరించారని తెలిపారు.ఇందులో భాగం గా తెలంగాణ పోలీస్ శాఖ కు చెందిన ప్రత్యేక బృందా లు దేశవ్యాప్తంగా బీహార్, బెంగాల్,జార్ఖండ్,ఒడిశా, ముంబై,మరియు బెంగళూ రు (కర్ణాటక) వంటి ఆరు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించాయి.అక్కడి స్థానిక పోలీసుల సహకారం తో ఈ ఘనతను సాధించి, ముగ్గురు ప్రధాన నిందితుల తో పాటు సుబోధ్ సింగ్ అనే నిందితుడితో కలుపుకుని మొత్తం 08 మంది నింది తులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించాయి.

**లిక్షేత్రస్థాయి సవాళ్లు - సమష్టి కృషి:**

ఈ సదస్సులో కరీంనగర్ కి చెందిన ఎ.సి.పి లు మరి యు ఇతర పోలీస్ అధికా రులు పాల్గొని,నిందితుల ను పట్టుకోవడంలో తాము పోషించిన పాత్రను,ఎదు ర్కొన్న క్షేత్రస్థాయి సవాళ్లను వివరించారు.సాంకేతిక పరిజ్ఞానం ఎంత ఉన్నప్ప టికీ,ప్రాక్టికల్ విజ్ఞానం (ఫీల్డ్ నాలెడ్జ్)మరియు సమష్టి కృషి ఉంటేనే క్లిష్టమైన కేసులను ఛేదించగలమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రానున్న కాలంలో ట్రైనీ అధికారులు క్షేత్రస్థాయిలో ఇలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఈ కేస్ స్టడీ వారికి విధి నిర్వహణలో ప్రాక్టికల్ గైడ్‌గా ఎంతగానో ఉపయో గపడుతుందని అధికారులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ శిక్షణ అందించే కార్యక్ర మానికి సి.పి గౌస్ ఆలంతో పాటు కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి,రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, శ్రీనివాస్,రమేష్,తిరుమల్, ప్రకాష్,సరిలాల్ లతో పాటు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష కోట్లు ఖర్చు చేసినా ప్రాజెక్టులు ప్రజలకు ఉపయోగపడవా : సీపీఎం

గత, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో నిర్మించిన భారీ ప్రాజెక్టుల విషయంలో బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ ప్రజలను, రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నాయని సీపీఎం నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం సీపీఎం ప్రతినిధి బృందం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడి వాస్తవ పరిస్థితులను పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఎం ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారీ ప్రాజెక్టులను చేపట్టేటప్పుడు అందరి అభిప్రాయాలను, సాంకేతిక నివేదికలను పరిగణనలోకి తీసుకుని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందేలా పనులు చేయాలి. కానీ గత కేసీఆర్ ప్రభుత్వం గానీ, అంతకుముందున్న వైఎస్ఆర్ ప్రభుత్వం గానీ సొంత, రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పై దాదాపు లక్ష కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు పెట్టినా, నేడు దాన్ని ఏ విధంగా వినియోగించాలనే దాని పై ప్రభుత్వాలకు స్పష్టత లేదు అని వారు విమర్శించారు.

**మూడేళ్లుగా కాలయాపన.. నష్టానికి బాధ్యులెవరు ?**

మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు కుంగిపోవడం, గేట్లు దెబ్బతినడం పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) ఇచ్చిన నివేదికలను సాకుగా చూపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయని నేతలు ఆరోపించారు. గత మూడేళ్లుగా ఈ ప్రాజెక్టు పరిస్థితి ఏమిటి, అసలు దీనిపై ఏం చేయదలుచుకున్నారు, దెబ్బతిన్న బ్యారేజీలకు మరమ్మతులు చేసి పునరుద్ధరిస్తారా.. లేక ప్రత్యామ్నాయాలు చూస్తారా అనే విషయాల పై ప్రభుత్వం స్పందించడం లేదు అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కేవలం నివేదికలు ఇచ్చి ప్రేక్షక పాత్ర వహిస్తోందని, ఇక్కడి నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం విమర్శలకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు.

**అన్నారం, కన్నెపల్లి ద్వారా నీటిని తరలించాలి..**

ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉండటంతో తాగునీరు, సాగునీరు లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణానదిలో నీరు లేకపోయినా, గోదావరిలో గత 15--20 రోజుల్లోనే సుమారు 120 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలిసిపోయిందని గుర్తుచేశారు. మేము క్షేత్రస్థాయిలో పరిశీలించిన దాని ప్రకారం ప్రస్తుతం గోదావరిలో 16 వేల నుంచి 18 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద పంపులు పనిచేసే స్థితిలోనే ఉన్నాయి. అక్కడి నుంచి రోజుకు రెండు నుంచి మూడు టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసి అన్నారం బ్యారేజీకి తరలించి, అక్కడి నుంచి తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి అందించే అవకాశం ఉంది. బ్యారేజీ పరిస్థితి బాగోలేదని వంకలు చెప్పకుండా, ప్రయోగాత్మకంగా నీటిని నింపితేనే ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా లేదా అనేది తెలుస్తుంది అని స్పష్టం చేశారు. ప్రాజెక్టులు ఎవరు నిర్మించినా అది ప్రజల సొమ్మేనని, అందువల్ల అందుబాటులో ఉన్న వనరులను తక్షణమే రైతాంగం కోసం ఉపయోగించుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని, అవసరమైతే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి అనుమతులు సాధించాలని సూచించారు.

# ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలి

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జిల్లాల వారీగా ఎల్‌నినో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఇన్‌చార్జి మంత్రుల సమీక్షల కు శాఖల వారీ సమగ్ర నివేదికలతో హాజరుకావాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్ సంజయ్ జాజు

**కరీంనగర్, జులై 18 (తెలంగాణ వాణి ప్రతినిది)**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.శనివా రం హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికా రులతో కలిసి సూపర్ ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ నివారణ చర్యలు,వ్యవసా య ప్రణాళికలు, తాగునీటి నిర్వహణ తదితర అంశాల పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరె న్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,అదన పు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడు





తూ,ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి శాఖల వారీగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంటల మార్పి డి విధానాలను ప్రోత్సహిం చాలని,తక్కువ నీటి అవ సరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు.అవసరమైన విత్త నాలు,సాంకేతిక సూచనలు అందుబాటులో ఉంచి రైతు లకు అన్ని విధాలుగా సహ కరించాలని తెలిపారు.ప్రతి జిల్లా ఎల్‌నినో పరిస్థి తులను దృష్టిలో ఉంచుకు ని శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాల ని,తాగునీటి సరఫరా,వ్యవ సాయం,పశుసంవర్ధక, విద్యుత్,వైద్య,రెవెన్యూ తదితర శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ప్రత్యేక అధికారులతో నిర్వహించే సమీక్ష సమావే శాలకు అన్ని శాఖల అధి కారులు సూపర్ ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం అంచనాలు,వ్యవసాయ పరిస్థితులు,తాగునీటి నిర్వహణ, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రణాళిక అధికారి రామ్ దత్త రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీరామ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొ న్నారు.

# ప్రతి ఒక్కరి ఓటు నమోదు సజావుగా జరగాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏ-2లతో సమీక్ష**

**వనపర్తి, జూలై 18 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) ప్రక్రియలో ప్రతి అర్హుడి ఓటు నమోదు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. వనపర్తి జిల్లా వీపనగండ్ల, పానుగల్, చిన్నంబావి మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో బీఎల్ఏ-2లతో నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు, బీఎల్ఏలు కృషి చేయాలని అన్నారు. ప్రజల ఓట్లు ఎలాంటి అవకతవకలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జి సిద్దేశ్వర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా బీఎల్ఏలు, బీఎల్వోలు



అవగాహన కల్పించి ఎన్యూమరేషన్ ఫారాల పూర్తి ప్రక్రియలో సహకరించాలని కోరారు. వనపర్తి డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డి మాట్లాడుతూ బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల వారీగా డిజిటలైజేషన్ పురోగతిని పరిశీలించి, 80 నుంచి 90 శాతం పూర్తి చేసిన బీఎల్ఓలు, బీఎల్ఏలను అభినందించారు. ఈ



సర్ ప్రక్రియ రివ్యూ సమీక్ష సమావేశంలో ఎమ్మార్వో లు, పంచాయతీ సెక్రటరీలు, బి ఎల్ వోలు, బి ఎల్ ఏ -2 లు, సర్పంచులు, జిల్లా గ్రంథాలయా చైర్మన్ గోవర్ధన్ సాగర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య సాయిచరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు పాండు సాగర్, మండల అధ్యక్షులు, పలువురు పాల్గొన్నారు

# అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 70వేల ఉద్యోగాలిచ్చాం: సీఎం రేవంత్ రెడ్డి

అందెశ్రీ గానాలు తనలో స్ఫూర్తిని నింపాయని అన్నారు. అందెశ్రీ తన పెద్దన్న అని ఆయనే తనకు స్ఫూర్తి అని చెప్పారు. అందెశ్రీ రచించిన జయజయహే తెలంగాణ రాష్ట్రగీతంగా మారి బడుల్లో, గుడుల్లో మోగుతుందని అంతా భావించారని కానీ దొర అహంకారంతో అందెశ్రీ పాటను, మాటను నిర్భందించారని ఆరోపించారు. అందెశ్రీ స్మృతివనం భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పెన్నుల మీద మన్ను కప్పితే అవి గున్నులై మొలకెత్తినట్టు ఆ నిర్భందం నుండి తెంచుకుని ప్రతిగుడిలో, బడిలో అందెశ్రీ పాట వినిపిస్తుందని అన్నారు. అందెశ్రీ, గద్దర్ లాంటి యుద్ధనౌకలతో పెట్టుకున్నోడు కాలగర్భంలో కలిసిపోతాడని ఆ రోజే చెప్పామన్నారు.

అందెశ్రీ కుటుంబాన్ని నడిపేందుకు కష్టపడినా దొరల మోకాళ్ల వద్ద మోకరిల్లను అని అన్నాడని చెప్పారు. ప్రజలపై ఆధిపత్యం చెలాయించాలని కొందరు చూశారని, తెలంగాణను తమ కుటుంబమే తరతరాలు పాలించాలని భావించారన్నారు. అలాంటి సమయంలోనే అందెశ్రీ లాంటివాళ్లు వచ్చారన్నారు. ఈరోజు మేకతోలు కప్పుకున్న తోడేళ్ల లాంటి వాళ్లు బయటకు వచ్చారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ నోటిఫికేషన్ లు ఇస్తే రేవంత్ రెడ్డి ఉద్యోగాలు ఇచ్చారని మాట్లాడుతున్నారని, ఆనాడు మీ చెల్లిని నిజామాబాద్ లో ఓడిస్తే ఎమ్మెల్సీ ఉద్యోగం ఇచ్చారన్నారు.

మీ బంధువు వినోద్ కుమార్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిస్తే ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ గా మూడు నెలల్లోనే ఉద్యోగం ఇచ్చారన్నారు. వందల మంది మీ బంధులకు ఉద్యోగాలు ఇచ్చారన్నారు. కానీ యువత ఉద్యోగాల కోసం ఒక్కరోజు కూడా ఆలోచించలేదన్నారు. నోటిఫికేషన్ లు ఇచ్చి జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నాపత్రాలను పల్లి, బఠాణీల్లా పంచారని ఆరోపించారు. విద్యార్థులు పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగి మీరు ఏనాడైనా వారి గురించి ఆలోచించారా అని అన్నారు. 2011 ఉమ్మడి రాష్ట్రంలో గ్రూప్ 1 పరీక్షలు నిర్వహిస్తే 2026లో తాము నోటిఫికేషన్ ఇచ్చి నియామకాలు చేపట్టే వరకు 16ఏళ్లు అయ్యిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే దాదాపు 70వేల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. గతంలో ఖమ్మం, హైదరాబాద్ లో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణను శవాలమయంగా మార్చింది కేసీఆర్ కాదా అని అన్నారు.

గత పాలకులపై సీఎం విసుర్లు

గత పాలకుల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పాస్ పోర్ట్ బ్రోకర్ ను ప్రజలు సీఎం ను చేస్తే.. అమెరికాలో దొడ్లు కడిగేవాళ్లకు మంత్రి పదవులు కట్టబెట్టారని దుయ్యబట్టారు. తెలంగాణకు రూ.8 లక్షల కోట్ల అప్పులిచ్చిన ఘనత గత ప్రభుత్వానిదేనన్నారు. అప్పులు చేసింది నిజం కాకుండా.. నిజాంల కంటే ఆస్తిపరులు ఎలా అయ్యారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ ను గజ్వేల్ లోనే రాజకీయ సమాధి చేసే బాధ్యత తమదని పునరుద్ఘాటించారు. తెలంగాణ నుంచి చాలా దోచుకున్నారన్న సీఎం.. గంజికి గతిలేని వారు కూడా బెంజికార్లకు ఓనర్లయ్యారని విమర్శించారు. రాష్ట్రం ఒక తులసివనమని, ఇక్కడ ఒక్క గంజాయి మొక్కను కూడా మొలకెత్తనివ్వమన్నారు. తెలంగాణను దోచుకున్నవారిని అసలే వదిలిపెట్టమన్నారు. నిజాంలకే దిక్కులేదు.. మీరెంత, మీ స్థాయి ఎంతంటూ గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

# రోడ్ల సౌకర్యంతోనే పరిశ్రమలు, వ్యాపారాల అభివృద్ధి

తాండూరు: వికారాబాద్ జిల్లా రోడ్ల అభివృద్ధికి రూ. 900 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా తాండూరులో రూ. 345.88 కోట్ల వ్యయంతో 143.53 కిలోమీటర్ల పొడవున చేపట్టనున్న 8 హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) రోడ్ల నిర్మాణ పనులకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జీపీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులను కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తాండూరు నియోజకవర్గానికి రూ.345.88 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్ల సౌకర్యం మెరుగ్గా ఉంటే పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయన్నారు. ప్రజా పాలనలో భాగంగా 30 మాసాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్ముందు మరిన్ని మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రూ. 500 సబ్సిడీతో గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే 900 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరిచే దిశగా యంగ్ ఇండియా పాఠశాలలను స్థాపించడం జరుగుతుందని పేర్కొన్నారు. కోర్టు కేసు పరిష్కారం అయిన వెంటనే 94 కోట్ల వ్యయంతో రైల్వే ఓవర్ వే బ్రిడ్జి పనులను 18 వారాల్లో చేపడతామని హామీ ఇచ్చారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తూనే వివిధ అభివృద్ధి




కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రవాణా వ్యవస్థ మెరుగుపరిస్తేనే అభివృద్ధి సాధ్యమని భావించి రూ. 900 కోట్ల వ్యయంతో జిల్లాలో ప్రధాన రహదారుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాగ్నానదిలో మురుగునీరు కలవకుండా రూ. 30 కోట్లను మంజూరు చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రూప్-1, గ్రూప్-2 తదితర పరీక్షలు నిర్వహించి 70 వేల మందికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించదని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తూనే ఉదయం అల్పాహారం సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలో 571 మంది అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించడం జరిగిందని తెలిపారు.

**ప్రత్యేక నిధులతో రోడ్లు, అభివృద్ధి పనులకు శ్రీకారం**

శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేయబడుతుందన్నారు. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు వచ్చాయని, రోడ్ల అభివృద్ధితో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కర్ణాటక సరిహద్దు రోడ్లకు నిధులను కేటాయించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అధిక నిధులను తీసుకురావడం జరుగుతుందన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం 75 కోట్ల వ్యయంతో ఏటీసీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని గత సంవత్సరం 165 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రోడ్ల అభివృద్ధితో బషీరాబాద్‌లో 30 పడకల ఆసుపత్రి, జూనియర్ కళాశాలలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వెనుక బడిన తాండూరును అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా, అదనపు కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, ఆర్డీఓ అనిత, ఆర్ అండ్ బి ఎస్.ఇ వసంత నాయక్, ఆర్య వైశ్య కార్పొరేషన్ సంస్థ చైర్ పర్సన్ కల్వ సుజాత, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు కస్తూర్బా విద్యార్థిని అలం నాగచైతన్య ఎంపిక

- ఏటూరునాగారం కేజీబీవీకి అరుదైన గౌరవం
- మెదక్‌లో జరిగే పోటీల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం

**ఏటూరునాగారం, జూలై 18 (తెలంగాణ వాణి):**



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థిని అలం నాగచైతన్య రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై పాఠశాలకు, మండలానికి గర్వకారణంగా నిలిచింది. ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నాగచైతన్య జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించింది. ఈ నెల 18వ తేదీ నుంచి మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో నాగచైతన్య రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం స్థానికంగా ఆనందాన్ని నింపింది.

**కఠోర సాధనతో రాష్ట్రస్థాయికి...**

ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా సాధన చేస్తూ తన ప్రతిభను మెరుగుపరుచుకున్న నాగచైతన్య, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో ఈ విజయాన్ని సాధించింది. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన చేసి పతకం సాధించి పాఠశాల పేరు నిలబెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

**ప్రిన్సిపాల్ అభినందనలు**

విద్యార్థిని నాగచైతన్య క్రమశిక్షణ, పట్టుదలతో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని కేజీబీవీ ప్రిన్సిపాల్ మడే అరుణ అన్నారు. గ్రామీణ ప్రాంత బాలికలు కూడా అవకాశాలు కల్పిస్తే అత్యున్నత స్థాయికి చేరగలరని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో నాగచైతన్య ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మడే అరుణతో పాటు ఉపాధ్యాయ బృందం నాగచైతన్యను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు: భూక్య జంపన్న

**ములుగు, జూలై 18 (తెలంగాణ వాణి)**



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆయన విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, నర్సింగ్ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగాలు, పోటీ పరీక్షలకు అవసరమైన టీసీలు, మెమోలు, ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం కళాశాలలను ఆశ్రయిస్తే, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు అందకపోవడంతో యాజమాన్యాలు ముందుగా ఫీజులు చెల్లించాలని కోరుతున్నాయని పేర్కొన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.11 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల విద్యాసంస్థలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని భూక్య జంపన్న ఆరోపించారు. అధ్యాపకులకు జీతాలు చెల్లించలేని పరిస్థితులు ఏర్పడటమే కాకుండా, కొన్ని కళాశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేసి, విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు

- తప్పుగా డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేసినా చర్యలు తప్పవు
- ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్



**ములుగు, జూలై 18 (తెలంగాణ వాణి)**

నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేసినా, దరఖాస్తుల్లో తప్పులు చేసినా మీసేవ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ హెచ్చరించారు. శనివారం మీసేవ మేనేజర్ విజయ్‌తో కలిసి ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పలు మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎస్ఎస్‌సీ మెమో ప్రింట్, యూరియా బుకింగ్, రైతు నమోదు, వ్యవసాయేతర మార్కెట్ విలువ సేవలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా నమోదు చేయాలని, తప్పుగా డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కులం, ఆదాయం, నివాసం, జననం, మరణం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, నేటివిటీ, గ్యాప్, నాన్-క్రీమీ లేయర్ తదితర సర్టిఫికెట్లను అవసరమైనన్ని సార్లు పొందే అవకాశం ఉందన్నారు. మీసేవ కేంద్రాల్లో సిటిజన్ చార్టర్, సేవల వివరాలు, అధికారుల సంప్రదింపు నంబర్లు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఈ-గవర్నెన్స్ విధానంలో దరఖాస్తుల పరిశీలన పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని తెలిపారు. ఇకపై మీసేవలో దరఖాస్తు చేసిన వెంటనే దరఖాస్తుదారుడి మొబైల్‌కు డిజిటల్ రశీదు (ఎస్ఎంఎస్) అందుతుందని, అందులో అప్లికేషన్ నంబర్, సేవ పేరు, చెల్లించిన ఫీజు వివరాలతో పాటు రశీదును డౌన్‌లోడ్ చేసుకునే లింక్ ఉంటుందని చెప్పారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరగడంతో పాటు కాగితపు రశీదులు పోగొట్టుకునే సమస్య ఉండదన్నారు.

## విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నాలు సహించం

- సీఎం రేవంత్‌పై విమర్శలు అభివృద్ధిని చూసి ఓర్వలేకే
- డీసీసీ అధ్యక్షుడు కాటిపల్లి నాగేశ్ రెడ్డి

**నిజామాబాద్, జూలై 18 (తెలంగాణ వాణి)**



: విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా రాజకీయాలు చేస్తే సహించేది లేదని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు కాటిపల్లి నాగేశ్ రెడ్డి హెచ్చరించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉద్యోగాల భర్తీ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ బీజేపీ నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారరహిత ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలను ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని, వారి భవిష్యత్తుతో ఎవరూ చెలగాటమాడకూడదని నాగేశ్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులు విమర్శలకు బదులుగా అభివృద్ధికి సహకరించాలని, జిల్లాకు పరిశ్రమలు తీసుకు రావడంపై దృష్టి సారించాలని సూచించారు. మరోసారి ముఖ్యమంత్రి లేదా రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన విధంగా స్పందిస్తుందని హెచ్చరించారు.

# రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి

- శాస్త్రవేత్తల సూచనల ప్రకారం సాగు విధానాలు మార్చుకోవాలి
- కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 4.61 కోట్లతో ప్రగతి పనులకు శంకుస్థాపన.. చెక్కుల పంపిణీ

**ఖమ్మం/కూసుమంచి, జూలై 18 జిల్లా బ్యూరో (తెలంగాణ వాణి)**

ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని,ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని,అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా,తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో మంత్రి,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండల పర్యటనలో భాగంగా మంత్రి, పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు. మల్లాయిగూడెంలో రూ. 2.52 కోట్లతో పెరికసింగారం ఎన్ఎస్పీ కెనాల్ నుంచి భగవాన్ తండా మీదుగా మల్లాయిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ.20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కోక్యా తండాలో రూ. 1.69 కోట్లతో లింగారం తండా నుంచి లోక్యా తండా ఎన్ఎస్పీ కాలువ వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు, అగ్రహారంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ



భవనానికి శంకుస్థాపనలు చేశారు.అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా సంక్షేమ చెక్కుల పంపిణీ జరిగింది.మండల వ్యాప్తంగా 66 మందికి కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అదేవిధంగా వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 111 మంది బాధితులకు రూ. 35.16 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు.ప్రజాప్రభుత్వం పేదవారికి అండగా పనిచేస్తున్నదని



మంత్రి తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం,కొత్త రేషన్ కార్డుల జారీ చేశామన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు త్వరలో ఇస్తామని,మూడో,నాలుగో విడతల ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని,అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని మంత్రి అన్నారు.రైతు భరోసా ఎకరాకు 6 వేలు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతుల కల్పన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి,హౌజింగ్ పిడి శ్రీనివాస్,కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ఘనంగా జగన్నాథ రథయాత్ర

**ఆదిలాబాద్, జూలై 18 (తెలంగాణ వాణి):**

ఇస్కాన్ ఎదులాపురం శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో శ్రీ జగన్నాథుని రథయాత్ర మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీశ్‌తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఇస్కాన్ ప్రభుజీ ప్రాణవానంద గురువుగారి ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభమైన రథయాత్ర సినిమా రోడ్డులోని మధురా మధుర జిన్నింగ్ నుంచి అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ మీదుగా నేతాజీ చౌక్ వరకు భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి స్వామివారి రథాన్ని లాగి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.జగన్నాథుని రథాన్ని లాగే అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతమని, రాష్ట్ర ప్రజలు



సుఖశాంతులతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలి
- ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్,, జూలై 18 (తెలంగాణ వాణి)**

గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. స్థానిక రీజోనెన్స్ పాఠశాలలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ ఆసక్తి పెంపొందించుకుని సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, మావల సీఐ బి.డి. ప్రేమ్ కుమార్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5లక్షల ఎల్వోసి అందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ జులై 18: (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నియోజకవర్గంలోని అవసరమైన వారికి నిమ్స్ లో చికిత్స పొందేందుకు ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని కార్యాలయంలో శనివారం ఎల్వోసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఎల్ఓసి ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. నగరంలోని గాజుల పేటకు చెందిన తోక శ్రావణ్ కుమార్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్వోసీ వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పార్టీలకతీతంగా పేదల ప్రాణాలను కాపాడటమే తన లక్ష్యమన్నారు. అలాగే హైదరాబాదులోని బీబీనగర్ ఎయిమ్స్ లో అత్యాధునిక సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అత్యవసర శస్త్రసికిత్సలు



అవసరమైన వారు ఎయిమ్స్ కి వెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వేయి కోట్లతో నిర్మించి, పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. కావున నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు మల్కాయి మహేందర్, నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, ప్రసూన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**నిజామాబాద్, జూలై 18 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు వేయడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. కీలక అంశాలపై ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం ఉండడంతో ఈ నెల 20న జరగాల్సిన ప్రజావాణిని రద్దు చేశామని అన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి తిరిగి యధావిధిగా ప్రతి సోమవారం ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు.

## భూ భారతి రీ-సర్వే పనులు గడువులోగా పూర్తి చేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశం**

**ఆదిలాబాద్, జూలై 18 (తెలంగాణ వాణి):**

భూ భారతి కింద గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన రీ-సర్వే పురోగతిని పరిశీలించారు.డ్రోన్ సర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని, సర్వేలో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలు, వినతులను పారదర్శకంగా, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.హ సరిహద్దుల గుర్తింపు, సర్వే రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియలో



ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో ఆర్డీవో జగదీశ్వర్ రావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు ప్రభాకర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**మందమర్రి జులై 18 (తెలంగాణ వాణి)**

బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను సకాలంలో చెల్లించక పోవడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని టి డి పి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ సమావేశం లొ ఆయన మాట్లాడుతూ అనేక మంది పేద విద్యార్థులు ప్రభుత్వం అమలు చేస్తున్న ఫీజు రియంబర్స్ మెంట్ ఫీజుల పై ఆధారపడి విద్యను కొన సాగిస్తున్నారని అన్నారు. గత కె సి ఆర్ ప్రభుత్వం కళాశాలలకు రియంబర్స్ బకాయిలను చెల్లించక పోవడం తో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థుల పై అదే నిర్లక్ష్య ధోరణి అవలంభి స్తుండటం తో విద్యాపత్రాల కోసం విద్యార్థులు యాజమాన్యాల చుట్టు తిరిగే దుస్థితి నెలకొంద ని అన్నారు. ఇప్పటి కైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించి పేద విద్యార్థు లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లొ రాష్ట్ర మహిళా నాయకురాలు షరీఫా, జూపాక సంధ్య, కరిడె తిరుపతి, భూనేని సుగుణ, కవిత, ఒడ్నాల సత్యనారాయణ, కోడిపెల్లి రాజన్న, పాల్గొన్నారు.

## బాసరలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పర్యటన

### లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం.. ఆలయ, పాఠశాల అభివృద్ధి పనుల పరిశీలన

**నిర్మల్--బాసర, జూలై 18 (తెలంగాణ వాణి)**

: నిర్మల్ జిల్లా బాసర మండలంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా బాసర లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభించి రైతులకు అంకితం చేశారు.లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా బాసర పరిసర ప్రాంతాల్లో సుమారు 2,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకునేందుకు ఇది దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతతో పాటు గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తదుపరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్పీహెచ్ఎస్‌లో నిర్మిస్తున్న అదనపు



తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## అన్నాభావు సాఠే ఆశయాలు ఆదర్శనీయం: భోస్లే మోహన్‌రావు పటేల్



**భైంసా, జూలై 18 (తెలంగాణ వాణి):**
సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అన్నాభావు సాఠే చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా భైంసాలోని జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన అన్నాభావు సాఠే వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమానత్వం, సామాజిక న్యాయం కోసం అన్నాభావు సాఠే చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల డెవలప్‌మెంట్ సెక్రటరీ మనోజ్ పాపిన్‌వార్, రామకృష్ణ కసారి, పలువురు నాయకులు, లైబ్రరీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## 'యువ సంగ్రామ సదస్సు'కు కదిలిన ఎల్లారెడ్డి బీఆర్ఎస్ యువ నాయకులు



**ఎల్లారెడ్డి, జూలై 18 (తెలంగాణ వాణి):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించిన లి'యువ సంగ్రామ సదస్సు'లిలో పాల్గొనేందుకు ఎల్లారెడ్డి నుంచి బీఆర్ఎస్ యువ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని, పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు చూపిన మార్గంలో నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్‌కు అండగా ఉంటూ మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు అధిములం సతీష్‌కుమార్‌తో పాటు పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరల్ తాండలో మహిళా సంఘ భవనానికి భూమిపూజ



**ఎల్లారెడ్డి, జూలై 18 (తెలంగాణ వాణి):**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి మండలం నేరల్ తాండ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్వయం సహాయక మహిళా సంఘ భవనానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్సి రవీందర్, ఉప సర్పంచ్ రాథోడ్ నెహ్రూ నాయక్, మహిళా సంఘ చైర్‌పర్సన్ రాథోడ్ లక్ష్మి, ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ లక్ష్మీనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు.

## 'అమ్మ జన్మనిస్తుంది.. హెల్మెట్ పునర్జన్మనిస్తుంది'

### ప్రాణ రక్షణకు హెల్మెట్ తప్పనిసరి : ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య



**భద్రాచలం, జూలై 18 (తెలంగాణ వాణి)**
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ధరించాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) సంగం వెంకట పుల్లయ్య సూచించారు. ప్రాంతీయ రవాణా శాఖ (ఆర్టీవో) ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "అమ్మ జన్మనిస్తుంది... హెల్మెట్ పునర్జన్మనిస్తుంది" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఓఎస్ అధికారులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**ఎల్లారెడ్డి, జూలై 18 (తెలంగాణ వాణి):**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామానికి చెందిన ఏలేటి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను నియోజకవర్గ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# చేనేత సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపుర్ జులై 18 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన చేనేత సహకార సంఘం ఎన్నికలలో నారాయణపురం చేనేత సహకార సంఘం అధ్యక్షనిగా గెలుపొంది బాధ్యతలు చేపట్టిన చిలుకూరి శ్రీనివాస్ శనివారం మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులకు పేరుకుపోయిన సమస్యలను త్వరలో రాష్ట్ర



ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీలు గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, బుజ్జి నాయక్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరెంటుతు శ్రీను నాయక్, కాంగ్రెస్ నాయకులు దోనూరి జైపాల్ రెడ్డి , మందుగుల బాలకృష్ణ , మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నర్సింహ, రాచకొండ రమేష్ బాబు, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు పగిడిమర్రి విష్ణు, కార్యదర్శి దోర్నాల అంజయ్య, కోశాధికారి సంగిశెట్టి అనంత, డైరెక్టర్స్ మేకని యాదగిరి చేనేత నాయకులు చెరుపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో కోతుల బెడదకు చెక్

**211 కోతులను పట్టించి అటవీ ప్రాంతానికి తరలింపు**

**చౌటుప్పల్, జూలై 18 (తెలంగాణ వాణి):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడదను నివారించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి నుంచి వచ్చిన నిపుణుల బృందం విద్యానగర్, హెచ్‌పీ గ్యాస్ సమీపంలోని కచ్చీరు ప్రాంతంలో బోనులు ఏర్పాటు చేసి శనివారం 211 కోతులను బంధించింది. అనంతరం వాటిని సురక్షితంగా ములుగు జిల్లా మాటుకొండూరు అటవీ ప్రాంతానికి తరలించారు. పట్టణ ప్రజల భద్రత, సౌకర్యమే తమ ప్రథమ ప్రాధాన్యత అని చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. కోతుల బెడద పూర్తిగా నివారించే వరకు ఇలాంటి చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్



కౌన్సిలర్లు పాక చిరంజీవి,హన్ను మహమ్మద్, బద్రి గాలయ్య, చింతల ఉమామహేశ్వరి, నాయకులు చింతల సాయిలు, బత్తుల దాసు , మరియు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనుబోతులపాడు ఘటనపై భగ్గుమన్న ఆదివాసీ సంఘాలు

**దాడికి పాల్పడిన అటవీ అధికారుల సస్పెన్షన్‌కు డిమాండ్**

**చర్ల, జూలై 18 (తెలంగాణ వాణి):**
అశ్వాపురం మండలం మనుబోతులపాడు పంచాయతీ వేములూరు గ్రామంలో పోడు భూములు సాగు చేస్తున్న ఆదివాసులపై అటవీ అధికారులు దాడి చేసి మహిళలను గాయపరిచిన ఘటనను ఆదివాసీ సంఘాల జేఏసీ తీవ్రంగా ఖండించింది. చర్లలో నిర్వహించిన సమావేశంలో జేఏసీ చైర్మన్ వాసం ముసలయ్య మాట్లాడుతూ, దశాబ్దాలుగా సాగు చేస్తున్న పోడు భూములను స్వాధీనం చేసుకునే క్రమంలో అధికారులు దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఘటనలో గాయపడిన ఆదివాసీ మహిళలకు న్యాయం చేయాలని, బాధ్యులైన అటవీ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పోడు



భూములపై దాడులు నిలిపివేసి, సర్వే పూర్తయిన భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కోరారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసీ ప్రకటించింది.

## అట్టహాసంగా ప్రారంభమైన 4వ ఆల్ ఇండియా ఓపెన్ జూనియర్ చదరంగం పోటీలు

### పోటీలను ప్రారంభించిన మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు

**తిమ్మాపూర్, జూలై 18 (తెలంగాణ వాణి):**
జీనియస్ చెస్ అకాడమీ, తెలంగాణ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్, కరీంనగర్ జిల్లా డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని వి కన్వెన్షన్లో శనివారం 4వ ఆల్ ఇండియా ఓపెన్ జూనియర్ చదరంగం పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీలను నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చదరంగం ఆట పిల్లల్లో మేధాశక్తి, ఏకాగ్రత, క్రమశిక్షణను పెంపొందిస్తుందని, చిన్ననాటి నుంచే పిల్లలను ఈ క్రీడ వైపు ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. డిప్యూటీ






మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ ప్రతిభావంతులైన చదరంగం క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ సేవలను అభినందించారు. టోర్నీ ఆర్గనైజర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ పోటీల నిర్వహణకు సహకరించిన బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్, వెంకట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంప వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 600 మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఒలింపిక్ స్టేట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జనార్ధన్ రెడ్డి, డీవైఎస్వో శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ కేవీపీ చంద్ర (టింకు), చెస్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, ఆర్బిటర్లు, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎల్‌నీనో ప్రభావంపై రైతులకు అవగాహన

**టేక్మాల్, జూలై 18 (తెలంగాణ వాణి)**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేట రైతు వేదికలో ఎల్‌నీనో వాతావరణ పరిస్థితుల ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పంచాయతీ అధికారి (ప్రత్యేక అధికారి) యాదయ్య మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం నేపథ్యంలో పంటలకు అధిక ఎరువులు వాడవద్దని, నీటి లభ్యతను బట్టి పప్పు దినుసుల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నీటి వనరులు ఉన్నప్పుడే వరి సాగు చేపట్టాలని, ఫారం పండ్లు, చెక్‌బండ్లు, కాలువల మరమ్మతులతో నీటి సంరక్షణపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో




మండల వ్యవసాయాధికారి రాంప్రసాద్, ఎంపీఓ రియాజుద్దీన్, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలకు ముసుగులు వేస్తే కఠిన చర్యలు

**నిర్లక్ష్యాన్ని సహించం: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**తిమ్మాపూర్, జూలై 18 (తెలంగాణ వాణి):**
మహనీయుల విగ్రహాలకు ముసుగులు వేయడం, ఆవిష్కరణలో జాప్యం చేయడం అవమానకరమని, అలాంటి చర్యలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను శనివారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ వంటి మహనీయులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విగ్రహాలకు మళ్లీ ముసుగులు వేయడం లేదా ఆవిష్కరణకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు



తీసుకుంటామని, అవసరమైతే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో స్థానిక పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు, అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భైంసా, బాసర కాంగ్రెస్ నూతన అధ్యక్షులకు సన్మానం



**ముధోల్, జూలై 18 (తెలంగాణ వాణి):**
భైంసా మండల కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడు సింధే గజానంద్, బాసర మండల అధ్యక్షుడు లక్ష్మణరావును ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్‌రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మండల అధ్యక్షుల నియామకానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, డీసీసీ అధ్యక్షుడు వెడ్మ భోజ్జు పటేల్‌కు విట్టల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధులగుట్టలో వైభవంగా రెండో రోజు సుదర్శన--చండీ మహాయాగాలు



**జనగామ/బచ్చన్నపేట, జూలై 18 (తెలంగాణ వాణి):**
జనవేద వేద్యా ధర్మ వేదిక ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలోని సిద్ధులగుట్ట శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న ఘటాభిషేక, రుద్ర, సుదర్శన, అరుణ సహిత చండీ మహాయాగాల్లో భాగంగా శనివారం రెండో రోజు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. యజ్ఞయాగాల ప్రాముఖ్యతను వివరిస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ యాగాలను శాస్త్రోక్తంగా నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

## కొల్లూరులో రహదారి ఆక్రమించిన నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్, జీహెచ్ఎంసీ చర్యలు



**తెల్లాపూర్ జూలై 18 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా కొల్లూరులో రహదారిని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బంది సంయుక్తంగా చర్యలు చేపట్టారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న నిర్మాణాలను కూల్చివేశారు. ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అధికారులు స్పష్టం చేశారు. స్థానికులు రహదారులను ఆక్రమించకుండా తమ అనుమతించిన పరిధిలోనే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలపై నిరంతర తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## మలాపూర్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కౌడగాని రాజేష్

**కమలాపూర్, జూలై 18 (తెలంగాణ వాణి):**
కమలాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీలకు అతీతంగా నిర్వహించిన సర్పంచ్‌ల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. హనుమకొండ జిల్లా సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి నకీర్త రాజు మాట్లాడుతూ, అన్ని గ్రామాల సర్పంచ్‌ల అంగీకారంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు .నూతన అధ్యక్షుడు కౌడగాని రాజేష్ మాట్లాడుతూ, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని పలువురు గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## ధర్మారంలో రూ.20 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

**తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో గట్టిగా పోరాడతాం: ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**ధర్మారం, జూలై 18 (తెలంగాణ వాణి):**
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ధర్మారం మండలంలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న బోర్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతతో, గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి--కోటిలింగాల ఆలయాలను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణకు రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్ర హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు బొమ్మగాని తిరుపతి గౌడ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ఎల్ రూప నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి తిరుపతిరెడ్డి నాయకులు కాడే సూర్య నారాయణ, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య , ఏం సి మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం గౌడ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పటాన్‌చెరులో ఘనంగా పూరి జగన్నాథుడి రథయాత్ర

**మూడు ఎకరాల్లో బాలాజీ, శ్రీకృష్ణ దేవాలయాల నిర్మాణం: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**



**పటాన్‌చెరు, జూలై 18 (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు పట్టణంలో హరే రామ హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథుడి రథయాత్ర శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రథయాత్రను ప్రారంభించి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూరి జగన్నాథ రథయాత్ర ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక ఉత్సవమని పేర్కొన్నారు. పటాన్‌చెరు డివిజన్‌లోని బంగారుగడ్డ వద్ద మూడు ఎకరాల విస్తీర్ణంలో బాలాజీ దేవాలయం, శ్రీకృష్ణ దేవాలయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, భక్తుల సహకారంతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రథయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, చిన్నారులు, హరే రామ హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్ర బిక్షపతి, పృథ్వీరాజ్, అశోక్, నర్సింలు, చంద్ర శేఖర్, మల్లేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంతోష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి, జూలై 18 (తెలంగాణ వాణి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్‌లోని ఆఫీస్‌పేట్ ప్రేమ్‌నగర్ బి-బ్లాక్ కమిటీ హాల్లో కల్వరి టెంపుల్ హాస్పిటల్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ డివిజన్ నాయకుడు సంతోష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో స్థానికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. సందర్భంగా సంతోష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా కల్వరి టెంపుల్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ మెడికల్ క్యాంపు లో కల్వరి టెంపుల్ హాస్పిటల్ బృందం డా. రాజేష్ మేనేజింగ్ డైరెక్టర్, డా. శిరీషా, డా. వేణుగోపాల్, అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ శ్రీధర్, రాజశేఖర్, కిరణ్, సందీప్ . బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## 70 ఏళ్లుగా ఒక్కటే కుటుంబం

**బంధాలకు నిలువెత్తు నిదర్శనం**



**కరీంనగర్:జులై 18 (తెలంగాణ వాణి)**
"మేమందరం కలిసి ఒక పెద్ద ఉమ్మడి కుటుంబంగా దాదాపు 70 సంవత్సరాలుగా అనుబంధాన్ని కొనసాగిస్తున్నాం. మా కుటుంబంలో ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కోడళ్లు, ముగ్గురు అల్లుళ్లు కలిసి మొత్తం 12 మంది సభ్యులం. మా పెద్దలు పరమపదించిన తర్వాత కూడా గత 30 సంవత్సరాలుగా మేమంతా అదే ఆత్మీయత, ప్రేమ, పరస్పర గౌరవంతో ఒకే కుటుంబంగా కొనసాగుతున్నాం. ఈ అనుబంధానికి గుర్తుగా శనివారం 'ఆత్మీయ కుటుంబ బంధం' కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాం. మమ్మల్ని చూసి మరికొన్ని కుటుంబాలు కూడా కలిసి మెలిసి ఉండాలని,అన్నద మ్ములు లేదా అక్కాచెల్లెళ్ల మధ్య చిన్నచిన్న విభేదాలు ఉన్నా వాటిని పక్కనబెట్టి మళ్లీ ఒక్కటిగా కలవాలని మా మనస్ఫూర్తి కోరిక. ఈ సందేశం సోషల్ మీడియా ద్వారా గానీ ,పత్రికల ద్వారా గానీ ప్రజలకు చేరి కనీసం ఒక కుటుంబమైనా మళ్లీ కలిస్తే,అదే మా కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. డబ్బు కంటే కుటుంబ బంధాలకు ఎక్కువ విలువ ఇవ్వాలి. జీవితంలో స్నేహితులు ఎంతోమంది దొరుకు తారు,కానీ రక్త సంబంధాలు మాత్రం తిరిగి దొరకవు. అందుకే కుటుంబ బంధాల ను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇదే మా సందేశం."

# వచ్చేవారం నుంచి గ్రామ సభలు నిర్వహించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

- **కూరగాయలు, ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించండి**
- **గ్రామాలకు వెళ్లి ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పించాలి.**
- **పంటల సాగు, ప్రత్యామ్నాయ చర్యల వివరాలతో నివేదికలు తయారు చేయండి**
- **కలెక్టరేట్ లో వ్యవసాయ, భూగర్భజల శాఖ అధికారులతో సమావేశం**



**కరీంనగర్, జులై 18 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వచ్చేవారం నుంచి గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఎల్ నినో పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదే శించారు. జిల్లాలో ఎల్ నినో పరిస్థితులు,అధికారులు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం (ఈనెల 19న) కరీంనగర్ లో పర్యటించను న్నారు. ఈ నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫ రెన్స్ హాల్లో వ్యవసా య శాఖ అధికారులు,భూగర్భ జల శాఖ అధికారులతో కలెక్టర్,అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసా య అధికారి భాగ్యలక్ష్మితో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎల్ నినోను ఎదుర్కొనేందుకు అత్యవ సర ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ చేపడుతు న్న కార్యక్రమాలు,లోటు వర్షపాతం వివరాలు తెలు సుకున్నారు. మండలంలో సాగు చేసే పంటల వివరా లు,నేల స్వభావం, భూగర్భ జలాలు,వర్షపాతం,వాతావ రణ పరిస్థితులు,రైతుల వివరాలు పూర్తి నివేదికలతో సమావేశానికి రావాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించా రు. ఇప్పటివరకు ఎంత మంది ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపారో వివరాలు నమోదు చేయాల న్నారు. జిల్లాలో కూరగా యల సాగును ప్రోత్సహిం చాలని హార్టికల్చర్ అధికా రులను ఆదేశించారు. కూర గాయల సాగుకు అనుకూ లంగా ఉన్న ఆయా మండ లాల వివరాలను తెలుసు కున్నారు. ప్రభుత్వం అంది స్తున్న రాయితీ పథకాలను వివరించి,కూరగాయలు, పండ్ల మొక్కల సాగు పెంచాలన్నారు.

**ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**

నీటిపారుదల శాఖ,పంచా యతీ,విద్యుత్,రెవెన్యూ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూగ్రామ సభల్లో గ్రామాల వారీగా సాంప్రదాయ పంట ల వివరాలను నమోదు చేయాల న్నారు. నీరు లేకుం టే ఏ పంటలు సాగు చేసేం దుకు రైతులు ఆసక్తి ఉన్నా రో వారికి ప్రభుత్వం అంది స్తున్న ప్రోత్సాహకాలను వివరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,మండల వ్యవ సాయ అధికారులు, ఉద్యా నవనాధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సెంట్రల్ వర్క్ షాప్ లో తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ సాధన విజయోత్సవాలు



**కొత్తగూడెం సింగరేణి, జూలై 18 (తెలంగాణ వాణి)**
తాడిచెర్ల బ్లాక్-2 సాధన విజయోత్సవాల సందర్భంగా సెంట్రల్ వర్క్ షాప్‌కు వద్ద శనివారం ఘనంగా విజయోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందేశాన్ని ఉద్యోగులకు తెలియజేశారు. తాడిచెర్ల బ్లాక్-2 మైనింగ్ లీజును సింగరేణికి మంజూరు చేయించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి చేసిన విశేష కృషిని ఆయన కొనియాడారు. సెంట్రల్ వర్క్ షాప్ జనరల్ మేనేజర్ ఎన్. దామోదర్ రావు మాట్లాడుతూ తాడిచెర్ల బ్లాక్-2 మైనింగ్ లీజు లభించడం సింగరేణిలో ఒక చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. దీని ద్వారా సింగరేణి సంస్థ మరో 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తిని కొనసాగించే అవకాశం లభించిందని తెలిపారు. అలాగే కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డి కృషి కూడా ఈ విజయానికి దోహదపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు రామ్మోహన్ , విజయశేఖర్ బాబు , డీజీఎం ధర్బ శ్రీనివాస్ , ఎస్.ఇ లు ఆర్. కేశవరావు, వేలాద్రి , ఉమామహేశ్వరరావు, ఇతర అధికారులు, కార్మికనాయకులు సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు.



## ముర్రేడు వాగులో అక్రమ ఇసుక రవాణాపై ఫారెస్ట్ శాఖ కొరడా

**ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసిన బీట్ అధికారులు**

**లక్ష్మీదేవిపల్లి, జూలై 18 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సంజయ్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ముర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం ఫారెస్ట్ శాఖ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు బీట్ అధికారులు రమేష్, బాబు సింగ్ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రేడు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్‌ను అధికారులు సీజ్ చేసి తదుపరి విచారణ నిమిత్తం జిల్లా ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ శాఖ అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను అక్రమంగా తరలించే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## ఆషాడ మాసం సందర్భంగా మహిళల గోరింటాకు మహోత్సవ కార్యక్రమం



**రాజపేట జూలై: 18(తెలంగాణ వాణి విలేఖరి)**
మండల కేంద్రమైన రాజపేట పట్టణంలోని పద్మశాలి మహిళలు శ్రీ భక్త మార్కండేయ దేవస్థాన ఆవరణలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలందరూ ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకొని సంతోషంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవర్లూమ్ సొసైటీ డైరెక్టర్ ఆడెపు రమాదేవి మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో ఆషాడ మాసంలో చేతులకు గోరింటాకు పెట్టుకోవడం అత్యంత విశేషమైన ఆచారం అని, వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య, చర్మ సమస్యలను నివారించడానికి, సౌభాగ్యానికి ప్రతికగా దీనిని భావిస్తారని, సీజనల్ వ్యాధుల నుండి గోరింటాకు ఆరోగ్యాన్ని కాపాడుతుందని ఆమె తెలియజేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, మమత, మదూరి వజ్రమ్మ, పొట్ట భత్తిని లావణ్య, చుంచు సరళ,కవిత, ఆడెపు కవిత, జ్యోతి, ఉమారాణి, నోరు ఉమా, నాగమణి, సీతా అరుణ,హేమలత, అశ్విని,లత, ఆడెపు రాణి, కళావతి, పొట్టబతిని భవాని, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రాయికోడ్ లో ఎస్ఐఆర్ వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యం :కేదార్నాథ్ పాటిల్



**రాయికోడ్ :జులై 18(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని రాయికోడ్ లో శనివారం నాడు ఎస్ఐఆర్ కార్యక్రమం లో భాగంగా మండల పార్టీ కన్వీనర్ కేదార్నాథ్ పాటిల్ గ్రామ బిఎల్ఓ,పార్టీ బిఎల్ఏ లతో సమావేశం అయ్యి ఎస్ఐఆర్ ను వీలైనంత తొందరగా పూర్తి చేయాలనీ అన్నారు. గ్రామం లో ఇప్పటివరకు 75%పూర్తికాగా వారం రోజులలో 100% పూర్తయ్యే విదంగా పని చేయాలనీ అన్నారు. గ్రామంలోని ప్రజలు, ఓటర్లు గడువు వరకు వేచి చూడకుండా తొందరగా ఫారం లను పూరించి బిఎల్ఓ అందించి తమ ఓటు ను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, బిఎల్ఏ లు శెట్కార్ సుభాష్,సార దుర్గేష్, అల్లే సునీల్,బిఎల్ఓ లు శ్రీశైలం, జయశ్రీ, మొగులయ్య,లలిత పార్టీ కార్యకర్తలు అశోక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్పేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

**నాగిరెడ్డిపేట మండలం జులై 18:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం గోపాలపేట గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు గ్రామ సర్పంచ్ రాఘవపల్లి వంశీకృష్ణ గౌడ్ ప్రత్యేకంగా ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు . త్రాగునీరు కోసం వాటర్ ట్యాంకును , పైప్ లైన్ కమ్యూనిటీ హాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అదిలాబాద్ తరగతుల విస్తరణ కోసం , విద్యార్థులకు ఇండోర్ స్టేడియం , హనుమాన్ ఆలయం ప్రాంతంలో డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయాలని కోరారు . ఇట్టి వినతి పత్రంపై గోపాల్పేట సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే మదనన్నకి వినతి పత్రం అందించి గోపాల్పేట అభివృద్ధికి సహకరించాలని కోరాం . ఇట్టి విషయాన్ని గ్రామంలో పర్యటించి నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని సానుకూలంగా స్పందించారని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ వార్డు సభ్యులు , తదితరులు పాల్గొన్నారు .



## ఓపీఎస్ కోసం జనజాగరణ యాత్రకు శ్రీకారం



**నాగిరెడ్డిపేట, జూలై 18 (తెలంగాణ వాణి):**
సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టులో చేపట్టనున్న జనజాగరణ యాత్రకు సంబంధించి నాగిరెడ్డిపేట మండలంలో సీపీఎస్ ఉపాధ్యాయులు శనివారం గోడపత్రికను విడుదల చేశారు. ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం ఓపీఎస్ అమలు చేయాలని, యాత్రకు ఉపాధ్యాయులందరూ మద్దతు తెలపాలని కోరారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ధర్మారం,జులై 18 (తెలంగాణ వాణి )**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వన మహోత్సవ కార్యక్రమాన్ని ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతపండు నర్సింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పరిసరాల పరిరక్షణ పై వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మల్లారెడ్డి, డిస్ట్రిక్ట్ మైక్రో క్యాబినెట్ సభ్యులు లయన్ ఎల్లారెడ్డి, కామిని శ్రీనివాస్, జోన్ చైర్మన్ తలమక్కి రవీందర్ శెట్టి, క్లబ్ కార్యదర్శి కట్ట రమేష్, కోశాధికారి కదారి కుమార్, ఎండి ముజాహిద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు జ్యోతి,క్రిష్ట, శుభాషిణి, సంగీత, రమ్య, శైలజ, పాల్గొన్నారు





## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణం



**రాజపేట, జూలై 18 (తెలంగాణ వాణి):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవం శనివారం వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం జగన్నాథ రథోత్సవం, అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, దాతలు, పరిసర ప్రాంతాలతో పాటు హైదరాబాద్ నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు..

# విద్యుత్ కోతలపై రైతుల ధర్నా

**కోరుట్ల రూరల్, జూలై 18 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ రైతులు విద్యుత్ కోతలకు నిరసనగా శనివారం రాస్తారోకో నిర్వహించారు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలని, గతంలో మాదిరిగా 17 గంటల విద్యుత్ అందించాలని రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ కోతల వల్ల పంటలు దెబ్బతింటున్నాయని పేర్కొంటూ విద్యుత్ శాఖ ఏడీ భువనేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## రాజీయే రాజమార్గం: న్యాయమూర్తి హేమలత

### స్పెషల్ లోక్ అదాలత్‌లో 11 చెక్‌బౌన్స్ కేసుల పరిష్కారం




**నర్సాపూర్, జూలై 18 (తెలంగాణ వాణి):**
జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా సంస్థల ఆదేశాల మేరకు నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం. హేమలత మాట్లాడుతూ, చెక్‌బౌన్స్ కేసుల్లో పరస్పర రాజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని అన్నారు. కోర్టు వివాదాల కంటే పరస్పర అవగాహనతో రాజీ కుదుర్చుకోవడం వల్ల సమయం, ధనం ఆదా కావడంతో పాటు సంబంధాలు కూడా మెరుగుపడతాయని సూచించారు. లోక్ అదాలత్‌లో స్పెక్టో ఇండియన్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన 6 కేసులతో పాటు మరో 5 ఎన్ఐ యాక్ట్ కేసులు కలిపి మొత్తం 11 కేసులను పరిష్కరించారు. ఒప్పందం ప్రకారం రూ.14.08 లక్షల విలువైన చెక్కులను బాధితులకు న్యాయమూర్తి అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా పీటీఎం సమావేశం





**నర్సాపూర్, జూలై 18 (తెలంగాణ వాణి)**
: నర్సాపూర్ పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు సామ్య నాయక్ అధ్యక్షతన తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల (పీటీఎం) సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి డి. తారా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన, కంప్యూటర్ విద్య, సైన్స్ ల్యాబ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ౌన్సిలర్ సుధీర్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల ఆట స్థలాన్ని చదును చేయిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంచు విష్ణుకు ఘనంగా స్వాగతం పలికిన మెదక్ అదనపు జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా జూలై 18 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
మెదక్ జిల్లా లో టూరిజం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంచు విష్ణు ఏడుపాయలకు చేరుకోగానే అదనపు కలెక్టర్ నగేష్ మొక్క ను అందించి స్వాగతం పలికారు. ఏడుపాయల ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వన దుర్గ భవాని మాత గుడిలోకి తీసుకువెళ్లారుసినీ నటుడు మంచు విష్ణు ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర , ప్రాముఖ్యాన్ని అదనపు కలెక్టర్ నగేష్ మంచు విష్ణు కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికోడ్‌లో డబుల్ లైన్ సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం



**రాయికోడ్, జూలై 18 (తెలంగాణ వాణి):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో పాండురంగ ఆలయం నుంచి హనుమాన్ మందిర్ వరకు, హనుమాన్ మందిర్ నుంచి వీరభద్ర ఆలయం వరకు డబుల్ లైన్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేదార్‌నాథ్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శెట్కార్ సుభాష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్‌లో ఘనంగా మెహందీ వేడుకలు

**హుజురాబాద్: జూలై 18, (తెలంగాణ వాణి)**
హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో శనివారం మెహందీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి గోరింటాకు చెట్టు దగ్గరికి వెళ్లి ఆకులు తీసుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన రోలులో రుబ్బి గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆషాఢ మాసంలో భారతీయ స్త్రీలు పవిత్రమైన, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన మాసం అనీ, ఈ నెలలో మహిళలు గోరింటాకు (మెహందీ) ధరించడం ఒక అందమైన సంప్రదాయమన్నారు. ఇది కేవలం అలంకరణ మాత్రమే కాకుండా శుభం, సౌభాగ్యం, ఆనందంతో పాటు ఆరోగ్యానికి ప్రతీకగా భావించబడుతుందని, గోరింటాకు శరీరానికి చల్లదనాన్ని అందించి, వర్షాకాలంలో ఉపశమనాన్ని కలిగిస్తుందని ఆయుర్వేదంలో కూడా పేర్కొనబడిందని, అలాగే అమ్మవారి పూజలు, ఆషాఢ శుక్రవారాలు, బోనాలు వంటి పండుగల సందర్భంగా మహిళలు, యువతులు గోరింటాకు ధరించి భక్తి, ఆనందం, సంప్రదాయాన్ని చాటుకుంటారని తెలిపారు. అలాగే కిండర్ గార్టెన్ పిల్లలు రేనీ డే కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల గదులు అందంగా తయారు చేయబడి పిల్లలచే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో భాగంగా పేపర్ బోట్స్ తయారు చేయించారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో కోరపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**జమ్మికుంట, జులై 18, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట: గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, జమ్మికుంట ఆదిత్య--అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం కోరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహిపాల్, డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆధునిక జీవనశైలి కారణంగా పెరుగుతున్న మానసిక ఒత్తిడి గుండె జబ్బులు, క్యాన్సర్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. శిబిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు



నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, ఉపసర్పంచ్ బక్కతట్ల రాజు, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ ఆసియా, ఆదిత్య--అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, పీఆర్‌వోలు రఫిక్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్ రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, సుచిత్ర, శిల్ప, శృతి, రమేష్, సత్యనారాయణతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయికోడ్ లోని ప్రాథమిక, తెలంగాణ మోడల్ పాఠశాలలో పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ నిర్వహణ

**రాయికోడ్ జూలై 18 (తెలంగాణ వాణి ప్రతినిధి ):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మరియు తెలంగాణ మోడల్ స్కూల్‌లో శనివారం నాడు పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (పిటిఎం ) ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారి నర్సిములు ముఖ్య అతిథిగా హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని, పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చూసి,ఇంటి వద్ద కూడా చదువుకు ప్రోత్సహించాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యాస పురోగతి,



ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేందర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు గడ్డపై గులాబీ జెండా హోరు

- యువ సంగ్రామ సదస్సుకు కదిలిన పటాన్ చెరు గులాబీ దండు
- ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలో 1200ల వాహనాల్లో తరలి వెళ్లిన గులాబీ శ్రేణులు
- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్
- 2028లో ఎగిరేది గులాబీ జెండాయే
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జూలై 18, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ యూత్ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు జాబ్ క్యాలెండర్ విడుదల చేయమంటే ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేస్తోందని,. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు, 2028 ఎన్నికల్లో తిరిగి గులాబీ జెండా ఎగరడం ఖాయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియం వేదికగా ఏర్పాటు చేసిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో 1200 వాహనాల్లో గులాబీ శ్రేణులు బయలుదేరి వెళ్లాయి. శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీ ని జిఎంఆర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పటాన్ చెరు పుర వీధుల గుండా ఓఆర్ఆర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.





ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని స్వయానా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ 2023 లో సరూర్ నగర్ స్టేడియం వేదికగా యూత్ డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటనను నమ్మి యువత, నిరుద్యోగులు ఓటు వేసి అధికారం అప్పగించి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న, జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఓటు కొట్టు... జాబ్ పట్టు అని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, నేడు ఉద్యోగాలు ఏవని ప్రశ్నిస్తున్న నిరుద్యోగులను ఎండ్రిన్ తాగి చావాలంటూ వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వ దురాహంకారానికి అర్థం పడుతుందని విమర్శించారు. జాబులు నింపడంలో విఫలమైనా రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కి సూట్ కేసులు పంపడంలో గోల్డ్ మెడల్ సాధిస్తున్నారని ఎద్దేవా చేశారు. అర చేతిలో స్వర్గం చూపించి అందల మెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, 2028 లో తిరిగి కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యువత, విద్యార్థి, నిరుద్యోగులకు సువర్ణ యుగం రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి, మహిళ, కార్మిక విభాగాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను వీడి చైతన్యవంతులు కావాలి

### : డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రభుదాస్

**జమ్మికుంట, జూలై 18 (తెలంగాణ వాణి):**
జమ్మికుంట పట్టణంలోని 13, 14 వార్డుల్లో చోటుచేసుకున్న వరుస మరణాల నేపథ్యంలో చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మకుండా అనారోగ్యానికి గురైనప్పుడు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రులను ఆశ్రయించాలని సూచించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది,




ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ చంద్రశేఖర్





**నల్గొండ, జూలై 18 (తెలంగాణ వాణి)**
: ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శనివారం ఉదయాదిత్య భవన్‌లో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో మ్యాపింగ్‌ను త్వరగా పూర్తి చేయడంతో పాటు భూభారతి దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన ధ్రువపత్రాలు జారీ చేయాలని తెలిపారు. భూముల రీ-సర్వేను ఎన్నికల మాదిరిగా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చేగువేర జర్నలిస్టు యూనియన్‌కు నూతన కమిటీ



**జహీరాబాద్/టౌన్: జూలై 18(తెలంగాణ వాణి ప్రతినిధి)**
చేగువేర జర్నలిస్టు యూనియన్ (సీజేయూ) జహీరాబాద్ డివిజన్ నూతన కమిటీని శనివారం ప్రైవేట్ హోటల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మక్తబాయ్ చందు కుమార్, ఉపాధ్యక్షుడిగా చెల్మెడ అనిల్ కుమార్,లీగల్ అడ్వైజర్‌గా మాణిక్ పాటిల్, ట్రెజరర్‌గా మహేందర్,ప్రధాన కార్యదర్శిగా సంగారెడ్డి, కార్యదర్శిగా యాదయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చందు కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం,వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు. సభ్యుల సహకారంతో సంస్థను మరింత బలోపేతం చేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

## యువ సంగ్రామ సదస్సుకు భారీగా తరలిన శేరిలింగంపల్లి యువత



**శేరిలింగంపల్లి, జూలై 18 (తెలంగాణ వాణి)**
: సారూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి సీనియర్ నాయకుడు మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో యువత భారీ సంఖ్యలో హాజరైంది. సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువత ఉపాధి, ఉద్యోగాలు, కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై ప్రసంగించారు. యువతకు నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాలంలో రోడ్లపైనీటి నిల్వ పై పరిశీలించిన సైబరాబాద్ కమిషనర్

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూలై 19(తెలంగాణ వాణి విలేకరి)**
వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండాఉండేలా చర్యలు చేపట్టేందుకు సైబరాబాద్ సీపీ రమేష్ జాయింట్ సీపీ ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్.శేరిలింగంపల్లి కూకట్‌పల్లి జోన్ల జోనల్ కమిషనర్లు ఇరు జోన్లకు చెందిన సంబంధిత ఇంజినీర్లు, డీసీపీ ట్రాఫిక్ ఏడీసీపీ ట్రాఫిక్ తో పాటు ఇతర సంబంధిత అధికారులు కలిసి ఎలక్షన్ బిల్డింగ్ పిస్తా హౌస్ పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచేవాటర్లోగ్గింగ్.ప్రాంతాలను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆయా ప్రాంతాల్లో నీరు నిల్వ కావడానికి గల కారణాలను అధికారులు పరిశీలించారు. వర్షపు నీరు వేగంగా వెళ్లేలా డ్రైనేజ్ వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడం, బాటిల్‌నెక్ పాయింట్లను తొలగించడం, కల్వర్టులు స్టార్మ్ వాటర్ డ్రైన్లను విస్తరించడం, సిల్ట్ చెత్తను పూర్తిగా తొలగించడం, అవసరమైన



చోట్ల అదనపు డ్రైనేజ్ లైన్లను ఏర్పాటు చేయడం వంటి తక్షణ దీర్ఘకాలిక చర్యలపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు.కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. నీరు నిలిచే ప్రాంతాల్లో అత్యవసర స్పందన బృందాలు, మోటార్ పంపులు, అవసరమైన యంత్రాలు అలాగేసిబ్బంది అందుబాటులో సిద్ధంగా ఉండాలిఅదేవిధంగా జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్, ఇరిగేషన్ ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వర్షపు రోజులలో ట్రాఫిక్ సాఫీగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు అలాగే.ప్రజల భద్రత సౌకర్యం నిరంతర ట్రాఫిక్ నిర్వహణకు సైబరాబాద్ పోలీసులు అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ వర్షాకాల సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కట్టుబడి ఉన్నామని అధికారులు తెలిపారు.

## భర్తతో గొడవ.. ఆత్మహత్యాయత్నం నుంచి మహిళను కాపాడిన పోలీసులు





**జగిత్యాల, జూలై 18 (తెలంగాణ వాణి):**
కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యాయత్నానికి వెళ్తున్న ఓ మహిళను గొల్లపల్లి పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో రక్షించారు. స్థానికుల సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కానిస్టేబుల్ రవి సంఘటనా స్థలానికి చేరుకుని మహిళకు ధైర్యం చెప్పి, కౌన్సెలింగ్ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారి సేవలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందిస్తూ, ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని, ఇబ్బందులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని ప్రజలకు సూచించారు.

## సుస్థిర వ్యవసాయానికి ఆయిల్ పామ్ సాగు చేపట్టాలి

### కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, జూలై 18 (తెలంగాణ వాణి):**
జిల్లాలో రైతులు సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేసి, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. శంకరంపేట(ఆర్) మండలం సూరారం గ్రామంలో మూడేళ్ల ఆయిల్ పామ్ తోటను సందర్శించి తొలి కోతను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 1,857 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరిగిందని, 2026-27లో 2,500 ఎకరాల లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వం మొక్కలు, డ్రిప్, తోట నిర్వహణకు రాయితీలు అందిస్తోందని, నాలుగేళ్ల తర్వాత ఎకరానికి రూ.2 లక్షల వరకు నికర ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. రైతులు మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న రెండు ఆర్టీసీ బస్సులు.. డ్రైవర్‌కు గాయాలు



**మల్లాపూర్, జూలై 18 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామ శివారులోని భానకుర్తి వంతెన వద్ద శనివారం రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు వెనుక వస్తున్న కారు కూడా ఢీకొనడంతో దాని ముందు భాగం దెబ్బతింది. సమాచారం అందుకున్న ఎస్సై అనిల్ సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ధర్మారెడ్డిలో స్వచ్ఛ భారత్ అవగాహన కార్యక్రమం




**నాగిరెడ్డిపేట, జూలై 18 (తెలంగాణ వాణి):**
నాగిరెడ్డిపేట మండలం ధర్మారెడ్డి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా చెత్త నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ పెరిగి ప్రజలు తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామపంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. డంపింగ్ యార్డులో చెత్త వర్గీకరణ విధానాన్ని పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్, ఉపసర్పంచ్ జయరాజు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణను పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, జూలై 18 (తెలంగాణ వాణి):**
పెద్దమందడి మండలంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన, అర్హులైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నంతరం చెన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త స్వామి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. ఏదుల మండలంలో అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకులు వెంకటస్వామి, బుచ్చిరెడ్డిలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతపురం గ్రామంలో మృతి చెందిన కాటమోని శ్రీనివాస్ కుటుంబాన్ని



పరామర్శించి సానుభూతి తెలిపారు. గాంధీనగర్‌లో పార్టీ కార్యకర్త నరేష్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి: సీఎస్ సంజయ్ జాజు



**వనపర్తి, జూలై 18 (తెలంగాణ వాణి):**
ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, వర్షపాతం, జలాశయాల నీటి నిల్వలు, భూగర్భ జలాలు, తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరా తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 20న ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఇన్‌చార్జి మంత్రుల ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావంపై ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి బలరాం ఆశయాలు కొనసాగిస్తాం

**చౌటుప్పల్, జూలై 18 (తెలంగాణ వాణి):**
ఉమ్మడి నల్లగొండ జిల్లా యూటీఎఫ్ మాజీ అధ్యక్షులు నల్లబెల్లి బలరాం ఆశయాలను కొనసాగిస్తామని టీఎస్‌యూటీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య అన్నారు. చౌటుప్పల్‌లో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నల్లబెల్లి బలరాం రెండో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ బలరాం ఉపాధ్యాయుడిగా, విద్యా రంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు అవ్వారి గోవర్ధన్, మిర్యాల దామోదర్, మమత, వెంకటరెడ్డి, కంచి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఒక్కరి ఓటు గల్లంతు కానివ్వొద్దు:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



**మెట్ పల్లి, జూలై 18 (తెలంగాణ వాణి)**
ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఆధార పడి ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియ ర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.శని వారం మెట్ పల్లి పట్టణ 6వ వార్డులో గత 20 రోజులుగా జరుగుతున్న ప్రత్యేక ఇంటె న్సీవ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా వార్డు లోని ప్రజల ఏ ఒక్కరి ఓటు కూడా గల్లంతు కావద్దని ఆలోచనతో ఆ వార్డుకు చెందిన భవాని అనే యువ తీ ఎస్ఐఆర్ ప్రక్రియ లో పాల్గొని ఏన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ అయ్యేలా కృషి చేస్తుశీదని అందిన సమాచారం మేరకు మెట్ పల్లిలో భవాని అనే యువతని శాలువాతో సత్కరించి అభినందించా రు.ఈ సందర్భంగా జువ్వా డి కృష్ణారావు మాట్లాడుతూ వార్డులోని ప్రజల ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా కృషి చేస్తున్నందుకు భవానీ ని అభినందించి సన్మానిం చామని తెలిపారు.ఇదే విధంగా మెట్ పల్లి పట్టణం లోని పలు వార్డుల్లో పర్య టించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ రైసోద్దీన్,వార్డు కౌన్సిలర్లు గుడికంటి అజయ్,బత్తుల నరేష్, పందిరి రమేష్,రెబ్బాస్ మహేష్,6వ వార్డు ఇంచార్జి బుర్ర మహేందర్,మైలారం రాంబాబు,జజాల రాజ గోపాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళల గౌరవానికి భంగం కలగొద్దు

- అశ్వాపురం ఘటనపై జనసేన ఆగ్రహం
- సమగ్ర విచారణకు గడల శ్రీనివాసరావు డిమాండ్

**కొత్తగూడెం, జూలై 18 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలం మనుబోతులపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసీ మహిళలతో అటవీశాఖ అధికారులు దురుసుగా ప్రవర్తించినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై జనసేన పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఆదివాసీ మహిళల గౌరవం, భద్రత, రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని జనసేన రాష్ట్ర నాయకులు డా. గడల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహిళల పట్ల అమర్యాదకర ప్రవర్తన, అధికార దుర్వినియోగం ఏ రూపంలోనూ ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

**నిష్పక్షపాత విచారణ జరపాలి**

అశ్వాపురం ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి నిష్పక్షపాత, పారదర్శక విచారణ చేపట్టాలని జనసేన డిమాండ్ చేసింది. విచారణలో అధికారుల తప్పిదం తేలితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థే భయాందోళనలకు కారణం కాకూడదని, ప్రజల విశ్వాసాన్ని



నిలబెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించింది.

**ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కట్టుబాటు**

ఆదివాసీ మహిళల గౌరవాన్ని కాపాడటం అంటే సమాజ గౌరవాన్ని కాపాడటమేనని డా. గడల శ్రీనివాసరావు అన్నారు. మహిళల భద్రత, ఆదివాసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ విషయంలో జనసేన పార్టీ ఎప్పుడూ రాజీపడదని తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ ఈ అంశంపై తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ విజ్ఞప్తి చేసింది.

## విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం



**పటాన్ చెరు/సంగారెడ్డి, జూలై 18 (తెలంగాణ వాణి):**
6 నుంచి 11వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించే విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (**VVM**)--2026-27 సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంగారెడ్డి ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి శంకర్ తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు **ISRO, DRDO, CSIR, BARC** తదితర జాతీయ పరిశోధనా సంస్థల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలతో పాటు భాస్కర స్కాలర్‌షిప్ కింద నెలకు రూ.2,000 ఉపకార వేతనం లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో నగదు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు కూడా అందజేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ గడువు సెప్టెంబర్ 30, 2026 వరకు ఉండగా, జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలు **www .vvm.org** వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## లేబర్ కార్డుతో ప్రసూతి సాయం రూ.30 వేలు



**జమ్మికుంట, జూలై 18 (తెలంగాణ వాణి):**
జమ్మికుంటకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు షాహొద్దీన్ కుటుంబంలో రెండో కుమార్తె జన్మించడంతో తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ద్వారా రూ.30 వేల ప్రసూతి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సాయం అందేలా సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు రాజకుమారి ప్రత్యేక చొరవ చూపారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ, కార్మికులు లేబర్ కార్డు నమోదు చేసుకుని రెన్యూవల్ చేయించుకోవాలని, ప్రసూతి సాయం, విద్యా సహాయం, ప్రమాద బీమా, వివాహ, అంత్యక్రియల సాయం వంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పడకరాయగుట్టలో మహా అన్నదాన కార్యక్రమం



**హుజూర్‌నగర్, జూలై 18 (తెలంగాణ వాణి):**
పడకరాయగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గోవిందపురానికి చెందిన గుర్రం పెద్ద వెంకటరెడ్డి--సుజాత దంపతులు అన్నదానానికి దాతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నామని, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శాగంరెడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు, కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# ఈసారి కథ మారింది!

అగ్ర హీరో రామ్‌చరణ్ ‘పెద్ది’ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. దాదాపు గత ఏడాదిగా ఈ సినిమాపైనే దృష్టి పెట్టారు రామ్‌చరణ్. ‘పెద్ది’ హంగామా ముగియడంతో సుకుమార్ దర్శకత్వంలో రామ్‌చరణ్ చేయబోయే తదుపరి సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో ‘రంగస్థలం’ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ రావడంతో తాజా ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అంచనాలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా లాంచింగ్ డేట్, ఇది ఏ జోనర్ కథాంశమనే విషయాలపై సోషల్‌మీడియాలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం సెప్టెంబర్‌లో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను లాంఛనంగా ప్రారంభించి, నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతారని తెలిసింది. ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్‌ను దర్శకుడు సుకుమార్ లాక్ చేశారని సమాచారం. అందరూ అనుకుంటున్నట్లుగా ఇది‘రంగస్థలం’ తరహా రూరల్ డ్రామా కాదని, రామ్‌చరణ్ కోసం దర్శకుడు సుకుమార్ ఈసారి సరికొత్త కథను సిద్ధం చేశారని, నగర నేపథ్యంలో స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా తెరకెక్కించబోతున్నాయి. ‘ఆర్‌సీ 17’ వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా రూపొందనుంది.



# ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో?

‘కేజీఎఫ్’తో రాత్రికి రాత్రి పాన్ ఇండియా స్టార్‌గా అవతరించారు కన్నడ స్టార్ హీరో యశ్. ‘హను-మాన్’ విజయంతో యావత్ భారతీయ సినిమా దృష్టినే ఆకర్షించారు దర్శకుడు ప్రశాంత్‌వర్మ. ప్రస్తుతం ‘టాక్సిక్’, ‘రామాయణ’ చిత్రాలతో యశ్ బిజీగా ఉంటే, రిషబ్‌శెట్టితో పాన్ ఇనిండియా స్థాయిలో ‘జై హనుమాన్’ని తెరకెక్కిస్తూ ఆడియన్స్‌లో ఆసక్తిని పెంచుతున్నారు ప్రశాంత్‌వర్మ. తాజాగా వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఇటీవలే తన తదుపరి ప్రాజెక్ట్ కోసం యశ్‌ని సంప్రదించారట ప్రశాంత్‌వర్మ. ఈ వార్త నిజమే అయితే.. ఆ సినిమా సౌతిండియన్ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లడం ఖాయమని సినీపండితులు అభిప్రాయపడుతున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాలంటే ఫాంటసీ, మైథలాజికల్ అంశాల మేళవింపుగా ఉంటాయి. మరి యశ్ కోసం ఆయన ఏ తరహా కథను తయారు చేశారో చూడాలి. ప్రస్తుతం వీరిద్దరి మధ్య కథాచర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయట.

# రాకా కోసం దీపిక సాహసం?



ప్రెగ్నెన్సీలో కూడా సెట్స్‌కి వచ్చి నటించిన నటీమణులు భారతీయ చలనచిత్ర చరిత్రలో చాలామందే ఉన్నారు. కానీ ప్రెగ్నెన్సీతో ఉండి యాక్షన్ సన్నివేశాల్లో నటించిన హీరోయిన్లు మాత్రం దాదాపుగా లేరనే చెప్పాలి. కానీ దీపిక పదుకోన్ ఆ ఫీట్ చేసి హిస్టరీ క్రియేట్ చేశారు. అల్లు అర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ‘రాకా’లో ఆమె కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే దీపికా పదుకోన్‌పై కీలకమైన యాక్షన్ సన్నివేశాలను దర్శకుడు అట్లీ చిత్రీకరించారట. రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న దీపిక.. ప్రెగ్నెనీతోనే కఠినమైన యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నారని సమాచారం. అంతేకాదు, తన ‘ఎనిమిది గంటల పని’ నిబంధనను కూడా ఈ సినిమా విషయంలో ఆమె పక్కన పెట్టారని తెలిసింది. మెటర్నిటీ బ్రేక్ తీసుకునే ముందు, ‘రాకా’లో తన పార్ట్ షూటింగ్ మొత్తాన్ని పూర్తి చేయాలని ఆమె నిర్ణయించారట. అటు షూట్‌లో పాల్గొంటూనే ఇటు తన మొదటి కూతురు దువాను కూడా చూసుకుంటూ, లొకేషన్‌లో నటిగా, తల్లిగా రెండు బాధ్యతలనూ నిర్వర్తిస్తూ అందరి దృష్టినీ దీపిక ఆకర్షించారట. దీపిక తన జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకునే తీరును చూసి నెటిజన్లు ప్రశంసల వర్షం కురిస్తున్నారు.





# రాజు.. జాకీ.. రాణి

1990ల కాలంలో సాగే పీరియడ్ క్రైమ్ డ్రామా ‘కేజేక్యూ’. ‘ఖఅఅస్త్ర జీఘఎఎఅవ ఋబవవఅ’ అనేది ఉపశీర్షిక. దసరా, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలతో తెలుగునాట గుర్తింపు తెచ్చుకున్న దీక్షిత్‌శెట్టి హీరోగా, శశి ఓదెల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి స్వర్గీయ కె.కె దర్శకుడు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ చిత్ర దర్శకుడు కేకే గత ఏడాది కన్ను మూశారు. ఆయనకు సినిమాపై ఉన్న పాషన్, విజన్‌కి నివాళిగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే ప్రచార చిత్రాల వల్ల సినిమాపై అంచనాలు పెరిగాయని, సినిమా తప్పకుండా ప్రేక్షకులకు ఓకొత్త అనుభూతినిస్తుందని మేకర్స్ నమ్మకం వెలిబుచ్చారు. యుక్తి తరేజా కీలకపాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నగేష్ బానెస్, సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com